ఐపీఎస్ కొడుకుపై క్రిమినల్ కేసు

బంజారాహిల్స్, జనవరి 12: తన ఇంటిలోకి వెళ్తున్న మాజీ ఐఏఎస్ అధికారి భన్వర్‌లాల్ సతీమణిని అడ్డుకోవడంతో పాటు బెదిరింపులకు పాల్పడిన ఐపీఎస్ అధికారి నవీన్‌కుమార్ కుమారుడుతో పాటు మరో ఇద్దరిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 72, ప్రశాసన్‌నగర్‌లోని ప్లాట్ నం. 114 విశ్రాంత ఐఏఎస్ అధికారి భన్వర్‌లాల్ పేరుతో ఉంది. ఆ స్థలాన్ని ఐపీఎస్ అధికారి నవీన్‌కుమార్ సోదరుడినంటూ ఓర్సు సాంబశివరావు అనే వ్యక్తి అద్దెకు తీసుకొని, ఆ తర్వాత ఆక్రమించుకోవడంతో వారిపై సీసీఎస్‌లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాము ఇంటిని ఖాళీ చేస్తామని చెప్పిన నవీన్‌కుమార్.. జనవరి 6న సామగ్రి మొత్తం అక్కడి నుంచి తొలగించారు. ఇదిలా ఉండగా.. భన్వర్‌లాల్ సతీమణి మణిలాల్ గత కొన్ని రోజులుగా ఇంట్లో మరమ్మతు పనులు చేయిస్తున్నారు. గురువారం అక్కడికి వచ్చిన ఐపీఎస్ అధికారి నవీన్‌కుమార్ కుమారుడు సాహిత్ భట్ (21) గొడవకు దిగడంతో పాటు తీవ్ర స్థాయిలో బెదిరింపులకు పాల్పడ్డాడు. బౌన్సర్ల సహాయంతో అతడు మణిలాల్‌ను గదిలో పెట్టి బోల్ట్ పెట్టాడు. దీంతో బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సాహిత్ భట్‌తో పాటు ఇద్దరు బౌన్సర్లపై కేసు నమోదు చేశారు. శుక్రవారం నిందితులను అరెస్టు చేసిన పోలీసులు.. సీఆర్‌పీసీ 41ఏ సెక్షన్ కింద నోటీసులు జారీ చేశారు.

నరదిష్టి పేరు చెప్పి.. ₹17 లక్షలు గుంజిండు

లోకల్ చానల్స్‌లో పెయిడ్ ప్రచారం

సమస్యలు తొలగిస్తానంటూ.. జ్యోతిష్యం పేరుతో వ్యాపారం

అరెస్టు చేసి, 14 లక్షలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ సాయిచైతన్య

చార్మినార్, జనవరి 12 : అమాయకుల నమ్మకమే ఆదాయంగా మార్చుకున్నాడు. తన శక్తులతో అన్నీ అనుకూలంగా మారుస్తాను.. అంటూ జ్యోతిష్యం పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ఓ మాయగాడిని దక్షిణ తూర్పు, ఛత్రినాక పోలీసులు అరెస్టు చేశారు. దక్షిణ మండల డీసీపీ సాయి చైతన్య తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లాకు చెందిన సిరిగిరి మంజునాథ అలియాస్ బ్రహ్మ, అలియాస్ అర్జున్‌రాజు అలియాస్ మంజు (39) వేర్వేరు పేర్లతో చలామణి అవుతున్నాడు. కరీమాబాద్‌లో ప్రత్యేకంగా దుర్గా, సమ్మక్క సారలమ్మ జ్యోతిష్యాలయం పేర్లతో స్థానికంగా వ్యాపారం ప్రారంభించాడు. తనను సంప్రదిస్తే జ్యోతిష్యం ద్వారా బాధలను గుర్తించి.. ఎలాంటి సమస్యనైనా నయం చేస్తానంటూ లోకల్ టీవీ చానళ్లలో ప్రకటనలిచ్చాడు. టీవీలో వచ్చిన అతడి ప్రకటన చూసిన హైదరాబాద్ పాతబస్తీకి చెందిన శ్రీకాంత్ రెడ్డి సంప్రదించాడు. శ్రీకాంత్‌రెడ్డి తల్లి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది. కొన్ని కష్టాలు కూడా ఉన్నాయి. దీంతో శ్రీకాంత్‌రెడ్డి నవంబర్ ఒకటవ తేదీన వరంగల్ జిల్లాలోని కరీమాబాద్‌కు వెళ్లి మంజునాథను కలిసి, సమస్యను చెప్పాడు. హైదరాబాద్‌లో ఉన్న ఇంటిని చూస్తే గాని సమస్య అర్థం కాదంటూ మంజునాథ చెప్పడంతో భయపడి.. నవంబర్ నాలుగో తేదీన ఇంటికి ఆహ్వానించారు. శ్రీకాంత్ రెడ్డి ఇంటికి వచ్చిన మంజునాథ.. ఇల్లు మొత్తం కలియతిరిగాడు. ఇంటికి నరదిష్టి ఉన్నదని చెప్పాడు. నరదిష్టి ఉండటంతో కీడు జరుగుతోందని, శాంతి పూజలు చేస్తే అంతా మంచే జరుగుతుందని చెప్పి.. రెండు లక్షలు తీసుకున్నాడు. శాంతి పూజలు చేయకుంటే మీ తల్లి ఆరోగ్యం మరింత క్షీణిస్తుందని శ్రీకాంత్‌తో చెప్పాడు. ఆందోళన చెందిన శ్రీకాంత్.. జ్యోతిష్యుడు మంజునాథ్ అడిగినంత డబ్బు ఇస్తూ వచ్చాడు. ఇప్పటి వరకు పలుమార్లు రూ. 17 లక్షలు ఇచ్చాడు. రకరకాల పూజలు చేశాడు. అయినా.. కష్టాలు తీరలేదు. శ్రీకాంత్‌రెడ్డి తల్లి ఆరోగ్యం కూడా నయం కాలేదు. దీంతో బాధితులు ఛత్రినాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జ్యోతిష్యం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న మంజునాథను దక్షిణ– తూర్పు టాస్క్ ఫోర్స్, ఛత్రినాక పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ. 14.65 లక్షలు స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో టాస్క్ ఫోర్స్ డీసీపీ నర్సింహారావు, అదనపు డీసీపీ జహంగీర్, ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్లు సైద బాబు, భోజ్య తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ బి. సాయిశ్రీ

సెల్‌ఫోన్ టవర్లలో.. రిమోట్ రేడియో యూనిట్ల చోరీ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 12: సెల్‌ఫోన్ టవర్ల నుంచి సిగ్నళ్లు స్వీకరించే రిమోట్ రేడియో యూనిట్లను (ఆర్‌ఆర్‌యూ) చోరీ చేస్తున్న ముఠా గుట్టును ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు రట్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.45 లక్షల విలువైన ఆర్‌ఆర్‌యూలను స్వాధీనం చేసుకున్నారు. ఓయూ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ బి. సాయిశ్రీ వివరాలు వెల్లడించారు. ఇటీవల మాణికేశ్వరీనగర్‌లోని సెల్ టవర్ నుంచి ఆర్‌ఆర్‌యూ చోరీ జరిగింది. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు.. చోరీ జరిగిన సొత్తును గుర్తించారు. స్క్రాప్ వ్యాపారి అబ్దుల్ హమీద్ (33)ను అదుపులోకి తీసుకొని విచారించారు. నిందితులు భూక్యా అఖిల్ (20), గుగులోత్ తరుణ్ (22), గుగులోత్ ప్రవీణ్ (24)ను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఆర్‌ఆర్‌యూలను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు ఖాజా మొయినుద్దీన్, షాదాబ్ పరారీలో ఉన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

సిటీబ్యూరో, జనవరి 12 (నమస్తే తెలంగాణ) : నిబంధనలకు విరుద్ధంగా చార్జీలను పెంచుతున్న ట్రావెల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్టీఏ అధికారులు హెచ్చరించారు. ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ప్రయాణికుల నుంచి అడ్డగోలుగా టికెట్ ధరల రూపంలో వసూళ్లకు పాల్పడుతున్నారన్న విషయం అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో ఆర్టీఏ అధికారులు ట్రావెల్స్ యాజమాన్యాలకు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 117 బస్సులపై కేసులు నమోదు చేశారు. 5 లక్షల మేర పెనాల్టీ వసూలు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌లో ఆర్టీఏ అధికారులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేస్తూ.. చర్యలు తీసుకుంటున్నారు.

అరకులో రూ.2750.. సిటీలో రూ.10 వేలు

బేగంపేట, జనవరి 12 : రెండు వేర్వేరు కేసుల్లో 48 కిలోల ఎండు గంజాయిని ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో నలుగురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. సికింద్రాబాద్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో జగన్మోహన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పరిసరాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆటో స్టాండ్ వద్ద ముగ్గుర్ని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా.. 40 కేజీల ఎండు గంజాయి లభించింది. నిందితులు అరకులో ఎండు గంజాయిని కిలో రూ.2,750లకు కొనుగోలు చేసి.. హైదరాబాద్‌కు తీసుకొచ్చి కిలో రూ.10 వేలకు విక్రయిస్తున్నారు. ఇదిలా ఉండగా.. రైల్వేస్టేషన్ సమీపంలోని అమ్మవారి ఆలయం వద్ద తనిఖీ చేయగా.. బీహార్‌కు చెందిన వివేక్ సాహ్నా (22) వద్ద 8 కిలోల ఎండు గంజాయి లభించింది.

రాష్ట్ర మంత్రివర్గంలో దళితులకు ప్రాధాన్యం లేదు

మాదిగ జేఏసీ అధ్యక్షుడు పిడమర్తి రవి

ఖైరతాబాద్, జనవరి 12 : కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రి వర్గంలో దళితులకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదని మాదిగ జేఏసీ అధ్యక్షుడు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో 12 శాతం దళితుల్లో 75 శాతం మాదిగలు ఉంటారని, సీట్ల వాటాల్లో సముచిత స్థానం మాత్రం దక్కడం లేదన్నారు. 2009లో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ మాదిగలకు తగిన సీట్లు కేటాయించారని, 2014లో కూడా అదే జరిగిందని, కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీట్ల కేటాయింపులో మాదిగలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నామినేటెడ్‌తో పాటు ఎంపీ, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్ల పదవుల్లో జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించాలన్నారు. అలాగే, ఎస్సీలోని 59 ఉపకులాలకు న్యాయం చేయాలన్నారు. ఈ నెల 22న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞాపన పత్రం అందజేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట వేదిక చైర్మన్ వి. సోమచంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం

★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775. NT-319218

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తి గల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, చిట్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్ర: ఎ.వి.సుబ్బారావు: 9703606699. NT-319310

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313861

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319170

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్

★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, శానిటైజర్ స్ప్రే, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/-, చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-313179

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

BUSINESS OFFER

★శుభవార్త! మీ పెట్టుబడికి 5 yrs.కు డబుల్ ఇస్తాము. సెక్యూరిటీగా ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయబడును. రిటైర్డ్ ఉద్యోగస్తులకు ప్రత్యేక ఆఫర్ కలదు. Ph: 7842227399. NT-313086

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-314490

TOURS & TRAVELS

★06/01/24 - గాణుగాపూర్, ఆకల్ కోట, కొల్హాపూర్, పండరీపూర్, తుల్జాపూర్ 5 రో॥; *21/01/24 - 8 జ్యోతిర్లింగాలు, 5 ద్వారకలు 17 రో॥; *29/02/24 - రామేశ్వరం, కన్యాకుమారి 10 రో॥, 22 యా॥. భాస్కరరావు. Ph: 9848486847. NT-313095

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319227

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60,000/-, 40 Feet Road. Ph: 9347768712, 8008007786. NT-96011

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ॥గ॥ కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666. NT-108

★బెంగుళూరు హైవే కొత్తూరు (నందిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్ గల రన్నింగ్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర: 7799893899. NT-319177

★Plot for Sale at Bhuvanagiri & Mahaboobnagar HMDA / YTDA / MUDA / Farm Sites. EMI & Bank Loan available. Cont: 9392333567. NT-313196

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open ప్లాట్లు కలవు and Shadnagar, Medchal, Chegunta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442. NT-320379

★విల్లాస్ G+1తో స్విమ్మింగ్ పూల్ 1.5 Cr. & H.M.D.A. Sq.yd. 13,000/- & D.T.C.P. Sq.yd. 5,500/- & ఫామ్ ల్యాండ్ Sq.yd. 3,799/-, శాంతి. Cont: 9381489468. NT-319185

★180 Sqr. yards Veeranna Gudem, Bontapally, Gummadidala, Sangareddy. Ph: 9652449022, 9848934911. NT-313966

★Residential Plot 2250 Sq. yards for Sale in Prime Residential Area at Near RTC Workshop, Jagityal Road, Karimnagar Town. Ph: 9703544199. NT-319301

COMM.FLAT FOR SALE

★Comm. Flat for Sale: MRR Apt., Back Side Venkatadri Theater, Dilsukhnagar, 1st Flr., 1129 Sft., Delux 2BHK, Lift, Car Parking, For Comm. use also. 9550615070. NT-319153

FLAT FOR SALE

★న్యూ ఇయర్ ఆఫర్... E-Bike ఫ్రీ, 1&2 BHK Flats 2 లక్షలతో బుకింగ్ చేసేవారికి మాత్రమే. యాదాద్రి టెంపుల్ దగ్గర, కమర్షియల్, లగ్జరీ సూట్ రూమ్స్, బ్యాంక్ లోన్ & EMI, Ph: 7095344396. NT-313190

★JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ Vedadri Towers, 2BHK Flat, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ, Nr. లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ 2BHK Flat, 980 Sft., 3rd Flr., No Lift. Ph: 9550615070. NT-314493

★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-314489

HOUSE FOR SALE

★Meerpet Nr. TKR College, G+1 (2BHK) Indp. Houses for Sale. Total-2. Each in 100 Sq.yds. Rs. 85 Lakhs. Ph: 9059114455 / 9848340707. NT-313962

TO-LET

★అబిడ్స్ చిరాగ్-అలీ-లేన్‌లో Residential సింగిల్ రూమ్‌లు, డబుల్ రూమ్‌లు For Rent & లేడీ వంటమనిషి కావలెను & హిమాయత్ నగర్ మెయిన్ రోడ్ బిల్డింగ్ 3rd Floor 2000 Sft. for Rent. Suitable for Office / Restaurants. Ph: 7799222334 / 6304765987 / 8712366000. NT-319405

WANTED

jobs Apply Now!

★JB Infra Projects Looking for Mktg. Team Leaders (M/F), GM's, AGM's & Lady Telecallers. Pref: Retd., LIC. Salary + Inc. 8522063345. NT-319013

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948. NT-313197

★Wanted Marketing Team. Reputed Real Estate Company in Hyd. Best Commission, Bonanzas, Foreign Trips. Directors, General Managers, Team Leaders. Mumbai Highway, Zaheerabad, Sangareddy. 9394853247. NT-313065

★హయత్‌నగర్ మునగనూరు మా వెంచర్‌లో & సైనిక్‌పురి ఆఫీసులో వర్క్ చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్‌లు, మార్కెటర్స్ మరియు లేడీస్ హాస్టల్‌లో పని చేయుటకు వర్కర్స్ కావలెను. 9394443505, 9121606786. NT-313871

WANTED

★ప్రముఖ కంపెనీలో Job చేయుటకు Any మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన MMలు, GMలు కావలెను. Fixed Salary + Incentives ఇవ్వబడును. Age: 21 సం॥ to 40 సం॥. Cont: 9912626799. NT-319244

CHANGE OF NAME

★I, MAHEWAR KAVITHA, R/o. 2-3-18/30/31/1, Area B/W Pearl Garden & Saibaba Temple, Amberpet, Hyderabad-500 013, T.S. Changed My Surname as MAYAVAR KAVITHA, W/o. Late Mayavar Venkatesh. NT-319333

★I, RATNA KUMARI, W/o. Bethamcharla Ranganayakulu, Resident of Flat No. 704, Shubham Apartments, Ameerpet, Hyderabad-500 016, have Changed My Name from RATNA KUMARI to BETHAMCHARLA RATNA KUMARI, vide Affidavit Dated 11-01-2024, Notarized at Hyderabad. NT-44725

★I, SAVIREDDY VIDYA RANI MOHAN REDDY, W/o. Vengala Yashwanth Reddy, R/o. Flat No. 108, Vashista Icon Apartment, Road No. 1, Sai Maruthi Nagar, Boduppal, Medchal Dist. My Name is Changed SAVIREDDY VIDYA RANI MOHAN REDDY to VENGALA VIDYA REDDY, W/o. Vengala Yashwanth Reddy. NT-319660

★I, SABHERWAL HARSHDEEP KAUR, W/o. Sardar Rajbeer Singh, R/o. H.No. 4-9-87/3, LIG-63, Mushk Mahal Colony, Bahadurpura, Hyderabad, hereinafter Changed by Name as HARSHDEEP KAUR for all purposes. NT-08211

LOST

★I, K. RAGHAVENRA RAJU, S/o. Late K. Vijaya Raju, R/o. H.No. 5-3-70/41 & 43/SN/201, Sowdamini Nilayam, Street No. 9, Lane No. 6/A, Bhavani Colony, Premavathipet, GHMC Rajendranagar, R.R. Dist-500 030. I Lost My Passport bearing No. Z4589788, while shifting to My New home. If anybody found, pls. Cont: 9177230134. NT-311002

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

గంజాయి తరలిస్తున్న ఐదుగురి అరెస్టు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12: జల్సాలకు అలవాటు పడ్డ యువకులు.. గుట్టుచప్పుడు కాకుండా గంజాయి తరలిస్తూ ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డారు. మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్ శుక్రవారం ఈ వివరాలను వెల్లడించారు. గురువారం యంనంపేట చౌరస్తా వద్ద ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు, జిల్లా టాస్క్ ఫోర్స్ టీం కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. అదే సమయంలో వచ్చిన వ్యాగనార్ కారులో ఉన్న ఐదుగురు యువకులు అనుమానాస్పదస్థితిలో కనిపించారు. పోలీసులు ఆ కారును ఆపి తనిఖీ చేయగా.. 10 కిలోల ఎండు గంజాయి లభించింది. గంజాయి తరలిస్తున్న కరీంనగర్‌కు చెందిన ప్రణీత్ (24), కాకినాడకు చెందిన సతీశ్(25), వెస్ట్ గోదావరికి చెందిన శివరాం(28), హనుమకొండకు చెందిన హేమంత్(21), కాకినాడకు చెందిన మధు కుమార్(22)ను అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో అరకు నుంచి తక్కువ ధరకు గంజాయి తీసుకొచ్చి మేడిపల్లి, కీసర, ఘట్‌కేసర్ పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు, ఇతరులకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్టు తెలిపారు.

ఆఫ్టర్ 9 పబ్ వద్ద బౌన్సర్ల లొల్లి

బంజారాహిల్స్, జనవరి 12: పీకలదాకా మద్యం తాగి, పబ్‌లోకి ప్రవేశించేందుకు వచ్చిన యువకులు, పబ్‌లో విధులు నిర్వహిస్తున్న బౌన్సర్ల మధ్య గొడవ జరిగింది. ఈ ఘటన బంజారాహిల్స్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కార్వాన్‌కు చెందిన దర్గా అఖిల్‌తో పాటు అతడి స్నేహితులు హరీష్ కుమార్, ఉత్తమ్‌కుమార్, సూర్యప్రకాశ్, సురేశ్, సిద్దూ సహా 15 మంది స్నేహితులు గురువారం రాత్రి ఆఫ్టర్ 9 పబ్‌కు వద్దకు వచ్చారు. వీరు పబ్‌లోకి వెళ్లే ప్రయత్నం చేయగా.. వీరిలో ముగ్గురు మైనర్లు ఉన్నట్లు తేలడంతో వారిని బౌన్సర్లు అడ్డుకున్నారు. దీంతో బౌన్సర్లు, కస్టమర్లు ఒకరిపై దాడి చేసుకున్నారు. ఇద్దరికి గాయాలయ్యాయి. పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడంతో ఇరువర్గాలపై కేసులు నమోదయ్యాయి.

సినీ రచయిత రాజసింహపై క్రిమినల్ కేసు

సినీ నిర్మాతపై అభ్యంతరకరమైన పోస్టులు పెట్టడంతోపాటు ప్రతిష్టకు భంగం కలిగించేలా మాట్లాడుతున్న సినీ రచయిత రాజసింహపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 76లో నివాసముంటున్న సినీ నిర్మాత వివేక్ కూచిబొట్లకు, సినీ రచయిత రాజసింహ మధ్య స్నేహం ఉంది. అయితే.. గత కొంతకాలంగా రాజసింహ తన గురించి చెడుగా ప్రచారం చేయడంతో పాటు సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన రీతిలో పోస్టులు పెడుతూ.. తన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాడంటూ నిర్మాత వివేక్ కూచిబొట్ల శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు రచయిత రాజసింహపై ఐపీసీ 504తో పాటు 67 ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ఫుడ్ డెలివరీ చేసి.. తిరిగి వస్తుండగా..

బంజారాహిల్స్, జనవరి 12: అర్ధరాత్రి దాటిన తర్వాత రోడ్డుపై వెళ్తున్న జొమాటో డెలివరీ బాయ్‌ను కత్తితో బెదిరించి, డబ్బులు లాక్కోవడంతో పాటు దాడి చేసిన ముగ్గురిని బంజారాహిల్స్ పోలీసులు పట్టుకున్నారు. బంజారాహిల్స్ డీఐ జకీర్ అహ్మద్ కథనం ప్రకారం.. ముషీరాబాద్‌లోని జనప్రియ అపార్ట్‌మెంట్స్‌లో ఉంటున్న ఎం.కిరణ్ జొమాటో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున హకీంపేట గుడిసెల సమీపంలో ఓ ఆర్డర్ డెలివరీ చేసేందుకు వెళ్లాడు. తిరిగి బైక్‌పై వస్తుండగా.. హెచ్ఎండీఏ లే అవుట్ వద్ద ఉన్న ముగ్గురు దుండగులు కిరణ్‌ను అడ్డగించారు. తమవద్ద ఉన్న కత్తితో కిరణ్‌ను బెదిరించి.. రూ.500 లాక్కున్నారు. అంతటితో ఆగకుండా చేతిలో ఉన్న మొబైల్ లాక్కుని పాస్‌వర్డ్ కోసం కత్తితో దాడి చేశాడు. పాస్‌వర్డ్ తెలుసుకున్న అనంతరం ఖాతాలో డబ్బులు లేవని నిర్ధారించుకొని అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటనపై ఉదయం నాలుగున్నర సమయంలో బాధితుడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. రంగంలోకి దిగిన డీఐ జకీర్ అహ్మద్, డీఎస్ఐ కరుణాకర్‌రెడ్డితో పాటు క్రైం పోలీసులు సమీప ప్రాంతాల్లో గాలించారు. సీసీ కెమెరాలను పరిశీలించగా.. దారి దోపిడీకి పాల్పడిన వ్యక్తులు షేక్‌పేట ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. ఉదయం 9గంటల సమయంలో నిందితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. దారి దోపిడీకి పాల్పడిన వారిలో షేక్ ఫయాజ్(20), అబ్బాస్ అలీ అక్బర్(21), మహ్మద్ ఆరీఫుద్దీన్(19) ఉన్నారు. కొన్ని గంటల వ్యవధిలోనే నిందితులను పట్టుకున్న బంజారాహిల్స్ క్రైం పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

డ్రగ్స్ విక్రయిస్తూ పట్టుబడిన యువకుడు

చార్మినార్, జనవరి 12 : సినిమాల్లో నటించడంతో ఆశించినంత డబ్బు రాలేదు. దీంతో అక్రమంగా మత్తు పదార్థాల అమ్మకాలు మొదలు పెట్టాడు. ఆ వ్యక్తిని తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. దక్షిణ మండలం డీసీపీ సాయిచైతన్య తెలిపిన వివరాల ప్రకారం.. ఫలక్‌నుమా పరిధిలో నివసించే మహ్మద్ అమీర్ (33) సినిమాల్లో నటించి డ